కరీంనగర్‌లో పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, పక్కన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్


గంగాధర: మధురానగర్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, నాయకులు

ఆదర్శనీయుడు జ్యోతిబా పూలే

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా సంఘాల నాయకులు

హుజూరాబాద్‌టౌన్: పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, తదితరులు

కలెక్టరేట్/తెలంగాణచౌక్/హుజూరాబాద్‌టౌన్/జమ్మికుంట/ సైదాపూర్/ వీణవంక/ మానకొండూర్ రూరల్/ చిగురుమామిడి/ ముకరంపుర, ఏప్రిల్ 11: జిల్లా వ్యాప్తంగా గురువారం మహాత్మాజ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాగా, నగరంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదుట గల పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. పూలే విగ్రహానికి పూలమాల నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల వారికి అండగా నిలిచిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, బీసీ సంక్షేమాధికారి అనిల్ ప్రకాశ్ కిరణ్, వెనుకబడిన తరగతుల సహాయ అభివృద్ధి అధికారి రాజమనోహర్‌రావు, అర్బన్ తహసీల్దార్ ఎం రమేశ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నగరంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ కార్యాలయంలో పూలే చిత్రపటానికి సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్‌కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు. యునైటెడ్ ఫోరం కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఫోరం నాయకులు ప్రసాద్, శ్రీనివాస్, కలర్ సత్తన్న, కల్పన, పావని, సంతోషిణి, చంద్రయ్య పాల్గొన్నారు. శాతవాహన యూనివర్సిటీ ఎదుట గల పూలే విగ్రహానికి కురుమ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కడారి ఐలన్న, ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడు ఆకాష్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోతిరాంపూర్‌లోని పూలే విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పూల మాల వేసి నివాళులర్పించారు. పూలే మైదానంలో నిర్వహించిన వేడుకల్లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, నాయకులు శ్రీధర్‌రాజ్, మంతెన కిరణ్, శ్రీనివాస్, సంజీవ్, ఆనంద్, రవికుమార్, విజయ్ పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ సమావేశ మందిరంలో పూలే చిత్రపటానికి జోనల్ ఈడీ వినోద్‌కుమార్, ఆర్‌ఎం సుచరిత పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్‌ఎం భూపతి రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటేశ్వర్లు, పర్సనల్ ఆఫీసర్ చంద్రయ్య, డీఎంలు మల్లేశం, మల్లయ్య, బస్టాండ్ ఏటీఎం రజినీకృష్ణ, కంట్రోలర్ అంజయ్య పాల్గొన్నారు. అలాగే, కోతిరాంపూర్‌లో పూలే విగ్రహానికి తెలంగాణ రజక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పూసాల సంపత్ పూల మాల వేసి నివాళులర్పించారు. నాయకులు శంకర్, అశ్విన్ పాల్గొన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు పూజ, అరవింద్, ఇషాక్, రాకేశ్, శివ, రమ్య పాల్గొన్నారు. నగరంలోని ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఎస్‌ఈ వడ్లకొండ గంగాధర్ పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఈలు తిరుపతి, చంద్రమౌళి, లక్ష్మీరెడ్డి, ఎస్‌ఏవో రాజేశం, ఏడీలు, ఏఈలు, ఏవోలు, మహిళా ఉద్యోగులు, యూనియన్లు, అసోసియేషన్ల నాయకులు, ఉద్యోగులు, బీసీ అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. హుజూరాబాద్‌లోని పూలే చౌరస్తా వద్ద నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక-శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్, జయంత్యుత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, అంబేద్కర్ జయంత్యుత్సవ కమిటీ చైర్మన్ ఎండీ ఖాలీక్ హుస్సేన్, బాబూ జగ్జీవన్ రామ్ జయంత్యుత్సవ కమిటీ చైర్మన్ సుమన్, నాయకులు శ్రీనివాస్, సమ్మయ్య, జనార్దన్, రత్నం, బాబు, నారాయణ, చంద్రశేఖర్, పుష్పలత, సునీత, డాక్టర్ శేఖర్, లక్ష్మణమూర్తి, సదానందం, వెంకటరాజం, అమరేందర్, జమదగ్ని, రామచంద్రం, సమ్మయ్య, వసంత్, వెంకన్న, సతీశ్, వెంకటస్వామి, రాజు, రఘు, సంపత్, తిరుపతి, రాజేశ్వర్, సారయ్య, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు. జమ్మికుంటలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు దబ్బెట రవీందర్, విద్యుత్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు. సైదాపూర్ కొత్త బస్టాండ్ వద్ద పూలే చిత్రపటానికి ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు రేగుల అశోక్ పూల మాల వేసి నివాళులర్పించారు. చంద్రయ్య, సదానందం, పోచయ్య, రాజు, వెంకట్రాజం, రాజు, నవీన్, తిరుపతి, రాములు, అశోక్, భిక్షపతి, రాజు పాల్గొన్నారు. వీణవంక మండలం వల్భాపూర్‌లో నిర్వహించిన వేడుకల్లో నాయకులు రాజ్‌కుమార్, రాజగోపాల్, కుమార్, ప్రభాకర్, మల్లేశ్, సాగర్, సాయి, కిరణ్, ప్రభు, సదాశివరెడ్డి, సురేశ్, కుమారస్వామి, రాజు, కుమార్ పాల్గొన్నారు. గంగాధర మండలం మధురానగర్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నవీన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహిపాల్‌రావు, నాయకులు అంజి, సురేందర్, శంకర్‌గౌడ్, ఆదిమల్లు, మల్లయ్య, శ్రీనివాస్, అజయ్, కుమార్, స్వామి, మోహన్, రవి, తదితరులు పాల్గొన్నారు. మానకొండూర్ మండలం పచ్చునూర్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆరెపల్లి క్రాంతి, ఆంజనేయులు, కిషన్ రెడ్డి, సురేశ్, జగ్గా రెడ్డి, కిరణ్, రాజి రెడ్డి, పోశాలు, రాయలింగం, తదితరులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలం ఉల్లంపల్లిలో పూలే దంపతుల విగ్రహాలకు ఎంపీపీ కొత్త వినితాశ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, యువప్రతిభా యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ కుమార్, లింగమూర్తి, చందు, వీరన్న యాదవ్, వరప్రసాద్, నర్సా గౌడ్, శ్రీనివాస్, అరవింద్, శివకుమార్, పవన్, దినేష్, రమేశ్, తిరుపతి, సంపత్, మధు, లక్ష్మణ్, జగదీష్ పాల్గొన్నారు. సుందరగిరిలో పూలే విగ్రహానికి మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు తిరుపతిరెడ్డి, శంకర్, సంజీవ్, దిలీప్ కుమార్, సంపత్, కిరణ్‌కుమార్, చంద్రయ్య, లక్ష్మణ్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లోని ఆర్టీసీ సమావేశ మందిరంలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఈడీ వినోద్‌కుమార్, ఆర్‌ఎం సుచరిత, అధికారులు

చిగురుమామిడి: ఉల్లంపల్లిలో పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేస్తున్న ఎంపీపీ వినితాశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ రవీందర్, నాయకులు

ఆశీర్వదించండి

- బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి
- వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి

గంగాధర, ఏప్రిల్ 11: ఎంపీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థిని ఆశీర్వదించాలని బోయినపల్లి వినోద్‌కుమార్ సతీమణి డాక్టర్ మాధవి అభ్యర్థించారు. గురువారం ర్యాలపల్లి, చెర్లపల్లి(ఆర్), కొండాయపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో ముఖాముఖీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వినోద్‌కుమార్ ఎంపీగా ఉన్న సమయంలోనే కరీంనగర్‌ను రూ. వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశారని తెలిపారు. 3 లక్షల జనాభా కూడా లేని కరీంనగర్‌కు స్మార్ట్ సిటీని తీసుకువచ్చారని, కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్‌ను మంజూరు చేయించారని, కేంద్రంతో కొట్లాడి జాతీయ రహదారులను తీసుకువచ్చారని వివరించారు. బీఆర్‌ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. వచ్చే ఎన్నికల్లో మీ అమ్ములామైన ఓటు బీఆర్‌ఎస్ కారు గుర్తుకు వేసి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు ఆరోగ్య సమస్యలు ఏర్పడితే ప్రతిమ ఫౌండేషన్ ద్వారా తీర్చుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ సత్తినేని భాగ్యలత, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలపల్లిలో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న డాక్టర్ మాధవి

నిత్య కృషీవలుడు 'సముద్రాల'

కలెక్టరేట్, ఏప్రిల్ 11: ప్రజాసేవే పరమావధిగా భావిస్తున్న విశ్రాంత వ్యవసాయాధికారి సముద్రాల జనార్దన్‌రావు నిత్య కృషీవలుడని ఆర్డీవో మహేశ్వర్ కొనియాడారు. సీనియర్ సిటిజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు సముద్రాల జనార్దన్‌రావు 80వ జన్మదిన వేడుకలను గురువారం నగరంలోని కిమ్స్ విద్యాసంస్థల ఆవరణలో సీనియర్ సిటిజన్స్ ఫోరం, ఆయన మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో మహేశ్వర్ మాట్లాడుతూ, ఎనిమిది పదుల వయసులో కూడా ఇరవై ఏళ్ల యువకుడిలా వృద్ధులు, మానసిక దివ్యాంగులకు సేవ చేస్తుండడం ఆయన సేవాతత్పరతకు నిదర్శనమన్నారు. పర్యావరణ పరిరక్షణ, సాహిత్య కార్యక్రమాలు కూడా చేపడుతూ, నేటి యువతకు మార్గదర్శిగా నిలుస్తున్నారని ప్రశంసించారు. కిమ్స్ విద్యా సంస్థల అధినేత పేర్యాల రవీందర్‌రావు మాట్లాడుతూ, జనార్దన్‌రావు సమాజానికి అందిస్తున్న సేవలతో తన జన్మకు సార్థకత లభించిందన్నారు. సీనియర్ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, విజయం లభించే వరకు అలుపెరగకుండా పోరాటం చేయడమే జనార్దన్‌రావు నైజమని అన్నారు. గ్రామభారతి జిల్లా అధ్యక్షుడు గాలిపల్లి నాగేశ్వర్ మాట్లాడుతూ, నేటి తరానికి జనార్దన్‌రావు జీవితం, ఆయన అందిస్తున్న సేవలు అనుసరణీయమని కొనియాడారు. అంతకు ముందు జనార్దన్‌రావుతో కేక్ కట్ చేయించి, శాలువాలు కప్పి, గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, కృషి భవన్ కార్యదర్శి మోహన్‌రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, పెన్షనర్స్ భవన్ అధ్యక్షుడు అంజయ్య, వోపా ప్రధాన కార్యదర్శి శంకరయ్య, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు తిరుమలయ్య, రిటైర్డ్ ఎక్సైజ్ ఎంప్లాయీస్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక సభ్యుడు రామరాజు, వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు రాజశేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జనార్దన్‌రావును సన్మానిస్తున్న ఆర్డీవో మహేశ్వర్, తదితరులు

డంప్‌యార్డు పరిశీలన

కార్పొరేషన్, ఏప్రిల్ 11: కరీంనగర్‌లోని డంప్‌యార్డును గురువారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. డంప్‌యార్డు నుంచి వస్తున్న తీవ్ర పొగతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు అంజన్‌కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఈ సమస్య వస్తున్నా పాలకవర్గం ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. బయోమైనింగ్ ఎందుకు పూర్తిస్థాయిలో చేయించలేకపోయారో చెప్పాలన్నారు. ఏడాదిలో పూర్తి కావాల్సిన బయో మైనింగ్ మధ్యలోనే ఆగిపోయిందన్నారు. ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, భాస్కర్‌రెడ్డి, అశోక్‌రావు, సతీశ్, రాజేందర్, దిలీప్, సందీప్, హరీశ్, కృష్ణ పాల్గొన్నారు.

వైద్యుడికి సత్కారం

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 11: హుజూరాబాద్‌కు చెందిన డాక్టర్ పోతరాజు శ్రీనివాస్ ఫెలోషిప్ ఇన్ క్లినికల్ కార్డియాలజీ పూర్తి చేసిన సందర్భంగా గురువారం పట్టణ పెరిక సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సన్మానించారు. నాయకులు మీస రమేశ్, బండి రమేశ్, అంకతి శ్రీనివాస్, ఆకుల వెంకటరాజం, ప్రభాకర్, రజినీకాంత్, ముక్కెర కనకయ్య, పోతరాజు వీరయ్య, ఉగ్గె పరమేశ్వర్, మీస తిరుమలేశ్, పోతరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న పెరిక సంఘం నాయకులు

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

గంగాధర, ఏప్రిల్ 11: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని కురిక్యాల శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డకు చెందిన నాయిని బుచ్చిరాములు (40) కొత్తపల్లిలోని ఓ రెస్టారెంట్‌లో పని చేస్తున్నాడు. గురువారం ద్విచక్ర వాహనంపై కరీంనగర్ వైపు వెళ్తుండగా, కురిక్యాల శివారులో మూలమలుపు వద్ద డీసీఎం వ్యాన్ ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. బుచ్చిరాములును కరీంనగర్‌లోని దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కిరణ్‌రెడ్డి తెలిపారు.

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.

NT-311979_All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు నివేదిక

- పూర్తి వివరాలతో అందజేత
- ఈనెల 15న జరుగనున్న విచారణ

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 11 : తిమ్మాపూర్ మండల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో లీవ్, సాలరీ రికవరీ వ్యవహారంలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఒకవైపు జిల్లా విద్యాధికారి ఈ నెల 15న విచారణకు ఆదేశించగా.. మరోవైపు స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రాజభాను చంద్రప్రకాశ్ పూర్తి వివరాలతో కలెక్టర్‌కు తాజాగా ఓ నివేదిక సమర్పించడం చర్చనీయాంశంగా మారింది. నిజానికి నిధుల దుర్వినియోగం జరిగినట్లుగా ముందుగా గుర్తించింది తానేనని, అందులో భాగంగానే సంబంధిత జూనియర్ అసిస్టెంట్ తిరుమలను ప్రశ్నించడంతోపాటు గత నెల 27 నుంచి పూర్తి వివరాలు ఆరా తీశానని కలెక్టర్‌కు సమర్పించిన నివేదికలో రాజభాను చంద్రప్రకాశ్ తెలిపారు. అలాగే, పూర్తిస్థాయి ధ్రువీకరణ కోసం జిల్లా ట్రెజరీ కార్యాలయంతోపాటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తానే స్వయంగా లేఖ రాసి ఒరిజనల్ చలాన్లు తెప్పించి జిల్లా విద్యాధికారికి సమర్పించినట్లు చెప్పారు. దీంతో తిరుమల చేసిన తప్పును ఒప్పుకోవడంతోపాటు దుర్వినియోగానికి పాల్పడిన మొత్తాన్ని మూడు రోజుల్లో చెల్లించేందుకు ఒప్పుకుంటూ ఈ నెల 2న రాత పూర్వకంగా లేఖ రాసిచ్చిందని పేర్కొన్నారు. తిరుమల ఇచ్చిన లేఖను కలెక్టర్‌కు ఇచ్చిన నివేదికకు జత చేశానన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని వివరాలను జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన ఆదేశాల మేరకు ఈ నెల 5న తిరుమలపై ఎల్‌ఎండీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, ఆ మేరకు కేసు నమోదైందని రాజభాను పేర్కొన్నారు. కాగా ఈనెల 8న ₹ 4.99 లక్షలను ప్రభుత్వ ఖతాకు జమ చేసిన తిరుమల, దీనికి ముందుగా ₹1.72 లక్షలను కూడా జమ చేశారని తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని అంశాలను కలెక్టర్‌కు సమర్పించిన నివేదికలో పొందుపరిచానని తెలిపారు. కాగా, ఈ విషయంలో కావాలనే తనపై కొంత మంది దుష్ప్రచారం చేస్తున్నారని అందులో వివరించారు. ప్రధానంగా విధి నిర్వహణలో భాగంగా.. మండలంలోని ఉపాధ్యాయులపై కొంత కఠినంగా వ్యవహరిస్తుండడం నచ్చకే వారు పని కట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని నివేదికలో పేర్కొన్నారు. తనను తప్పించే ప్రయత్నంలో భాగంగానే ఈ దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఈ వ్యవహారంలో పూర్తి విచారణ జరుపాలని, తనను దోషిగా ప్రచారం చేస్తున్న సదరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరారు. తన నివేదికను కలెక్టర్‌తోపాటు జిల్లా విద్యాధికారికి సమర్పించినట్లు పేర్కొన్నారు.

గండ్ర హనుమంతరావు స్మారక పురస్కారానికి 'షట్చక్రం' ఎంపిక


లక్ష్మణ చక్రవర్తి

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 11: రాష్ట్రస్థాయిలో ప్రతి సంవత్సరం కవిత్వేతర ప్రక్రియలకు అందించే గండ్ర హనుమంతరావు స్మారక పురస్కారానికి తెలంగాణ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ఆచార్యుడు డాక్టర్ లక్ష్మణ చక్రవర్తి రచించిన 'షట్చక్రం గ్రంథం'(సాహిత్య విమర్శ వ్యాసాలు) ఎంపికైనట్లు కమిటీ బాధ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రానికి చెందిన పురస్కార ప్రదాత, సాహితీ వేత్త, అవధాని డాక్టర్ గండ్ర లక్ష్మణరావు సంతోషం వ్యక్తం చేశారు. పురస్కారాన్ని ఈ నెల చివరి వారంలో లక్ష్మణ చక్రవర్తికి ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. పురస్కార కమిటీ సభ్యులు డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, డాక్టర్ తత్వాది ప్రమోద్ కుమార్, గాజుల రవీందర్, కేఎస్ అనంతాచార్య రచయితకు అభినందనలు తెలిపారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

శంకరపట్నం, ఏప్రిల్ 11: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో తాడికల్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సింగిల్ విండో సీఈవోలు వీరస్వామి, వేణు, ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షుడు కొత్తపల్లి రవి, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి, రైతులు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్, మేయర్ సునీల్ రావు

చిగురుమామిడి: హుస్నాబాద్‌లో ముస్లింకు స్వీటు తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్


చొప్పదండి: ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు, తదితరులు

ఘనంగా రంజాన్

- ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

కమాన్‌చౌరస్తా/జమ్మికుంట/వీణవంక/ శంకరపట్నం/చొప్పదండి/ మానకొండూర్ / కరీంనగర్‌రూరల్/ హుజూరాబాద్‌టౌన్/ చిగురుమామిడి, ఏప్రిల్ 11: జిల్లా వ్యాప్తంగా ముస్లింలు గురువారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ప్రసంగాలు వినిపించగా, ముస్లింలు పరస్పరం ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. సాలెహనగర్ ఈద్గా వద్ద ముస్లింలకు బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, మేయర్ సునీల్ రావు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ముస్లింలు మేయర్ నివాసానికి రాగా, మేయర్ సునీల్ రావు శుభాకాంక్షలు తెలిపారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని బిజిగిరిషరీఫ్ దర్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఫోన్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. వీణవంకలో ముస్లింలకు ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాల-సాధవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. హుజూరాబాద్‌లో ముస్లింలకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శంకరపట్నం, కరీంనగర్‌రూరల్ మండలాల్లో ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. చొప్పదండి పట్టణంలోని దర్గా వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. రామడుగు మండలంలోని ముస్లింలకు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు, మురళీకృష్ణారెడ్డి, జితేందర్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మానకొండూర్ ఈద్గా వద్ద ముస్లింలకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ నాయకులు నందగిరి రవి, కొండ్ర శంకర్, గసికంటి సంపత్, మహ్మద్ ఇర్ఫాన్, సయ్యద్ ఆసీఫ్, కొండ్ర సురేశ్ తదితరులు పాల్గొన్నారు. హుస్నాబాద్‌లో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ హాజరయ్యారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. చిగురుమామిడిలోని ఈద్గా వద్ద జడ్పీటీసీ గీకురు రవీందర్ ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

మానకొండూర్: ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్

పెండింగ్ బిల్లుల విడుదలపై ప్రభుత్వం స్పందించాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 11: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులపై తెలంగాణ సర్కార్ తక్షణమే స్పందించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహదేవ్ కోరారు. నగరంలోని సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీపీఎస్ విధానం రద్దు, సొంత జిల్లాలో ఉద్యోగాలు చేసే అవకాశం కల్పించడంపై ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకపోవడం విచారకరమన్నారు. అంతకుముందు 2024-25 సంవత్సరానికి గానూ సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లాలోని పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

భారతీయుడిగా జన్మించడం గొప్ప వరం

శంకరపట్నం, ఏప్రిల్ 11: ప్రపంచంలో భారతీయుడిగా జన్మించడం మానవ జన్మకు గొప్ప వరమని ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతి పరిపూర్ణానందగిరి స్వామి అభిభాషించారు. కేశవపట్నంలోని బ్రహ్మ విద్యాశ్రమంలో శ్రీరామ తారక నామ మహా మంత్ర జప కోటి యజ్ఞాన్ని గురువారం వేద పండితులు ప్రారంభించారు. తనుకు ఓంకారం, భూపతి కొండయ్య దంపతులు భక్తిశ్రద్ధలతో హోమం క్రతువులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిపూర్ణానందగిరి స్వామి ఉపదేశించారు.. ప్రపంచంలో ఆధ్యాత్మికతకు భారత్ పుట్టినిల్లని పేర్కొన్నారు. ఈ జపకోటి యజ్ఞానికి ఆధ్యులైన తనుకు ఓంకారంను 'భక్త రత్న' బిరుదుతో సత్కరించారు. మహా మంత్ర జప కోటి యజ్ఞంలో ముందు వరుసలో నిలిచిన హుజూరాబాద్‌కు చెందిన చొల్లేటి లలిత, హన్మకొండకు చెందిన జున్నీల మణెమ్మ, జమ్మికుంటకు చెందిన యాంసాని విజయలక్ష్మి, గౌరిశెట్టి హైమావతి, హన్మకొండకు చెందిన వాణిశ్రీ, కేశవపట్నంకు చెందిన కర్మకొండ రాజయ్యను పరిపూర్ణానందగిరి స్వామి సన్మానించి, ఆశీస్సులు అందజేశారు. వ్యాసాశ్రమం మేనేజర్ అసంగానంద గిరి స్వామి, చిన్మయానంద స్వామి, అద్వైతానందగిరి మాతాజీ, తత్వవేత్తలు ఆగయ్య, రాజయ్య, భీంరెడ్డి, హనుమాన్ ఆలయ అధ్యక్షుడు ప్రభాకర్, ఎంపీటీసీ కవిత, బాబన్న, తనుకు సోదరులు, రామస్వామి, సత్యనారాయణ, సోమేశ్వర్, భక్తులు పాల్గొన్నారు.

హోమంలో పాల్గొన్న తనుకు ఓంకారం దంపతులు, భక్తులు